VEGA JEWELLERS
దివిలోనైనా... భువిలోనైనా.. వేగ తోడుంటే వివాహం వైభోగం అవుతుంది.
ఆంధ్రప్రదేశ్ | తెలంగాణ | USA
follow us vegajewellers

# కలం కౌంటర్
KALAM COUNTER TELUGU DAILY
తెలుగు దినపత్రిక
సంపుటి : 9 సంచిక : 84
పేజీలు : 4 వెల రూ.4/-
Circulated by : Krishna, Guntur, Prakasam, Nellore, West Godavari, Khammam, Hyderabad, Chittor
బుధవారం 6 ఆగష్టు 2025

# జన్మదినోత్సవ ప్రత్యేక సంచిక ఆవిష్కరించిన మంత్రి టీజీ భరత్





## మాజీ మంత్రి టీజీ వెంకటేష్. మంత్రి టీజీ భరత్, పోతుల, ఇల్లూరి, దేవకి,వివిధ జిల్లాల నాయకులు రవికుమార్ కు అభినందనలు





**కర్నూలు,కలంకౌంటర్ :** రాష్ట్ర మంత్రి టీజీ భరత్ జన్మదినోత్సవం( ఆగస్టు 5) సందర్భంగా కలం కౌంటర్ దినపత్రిక అధినేత రవికుమార్ నేతృత్వంలో విడుదల చేసిన ప్రత్యేక సంచిక ను రాష్ట్ర మంత్రి టీజీ భరత్ కర్నూలు లో వారి నివాసంలో ఆవిష్కరించారు. మాజీ మంత్రి టీజీ వెంకటేష్ ప్రత్యేక సంచిక ను చదివి కలం కౌంటర్ దినపత్రిక అధినేత రవికుమార్ ను అభినందించారు.వాసవి సత్ర సముదాయములు ఆర్బిట్రేటర్ ఇల్లూరి లక్ష్మయ్య, వాసవి సత్ర సముదాయములు జాతీయ అధ్యక్షుడు దేవకి వెంకటేశ్వర్లు, ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర నాయకుడు పోతుల సురేష్, ఎం వి ఆర్ చారిటబుల్ ట్రస్ట్ అధినేత ఎం వెంకటేశ్వర్లు,వివిధ జిల్లాల మహాసభ అధ్యక్షులు,యూత్ విభాగం రాష్ట్ర అధ్యక్షుడు ధూపకుంట్ల శబరి వరప్రసాద్ ,పలు జిల్లాల నాయకులు ఈ కార్యక్రమం లో పాల్గొన్నారు.

**చీరాలలో....** చీరాల లో మున్సిపల్ వైస్ చైర్మన్ పి.సుబ్బయ్య ,ఏం జీ సి ఎం ప్రెసిడెంట్ వి చంద్రశేఖర్ రావు,సెక్రటరీ టి కుమార స్వామి, కోశాధికారి టి హనుమంతరావు,మందిర్ కమిటీ కన్వీనర్ నాళం సత్యనారాయణ,టి టి ఎం ఎ సెక్రటరీ కే శ్రీమన్నారాయణ,వి శ్యామ్ ప్రసాద్, పి సాంబశివరావు తదితరులు ఆవిష్కరించారు.

**ఎన్ టి ఆర్ జిల్లా లో.....** ఆంధ్రప్రదేశ్ మంత్రి టి జి భరత్ జన్మదినోత్సవ సందర్భంగా కలంకౌంటర్ దినపత్రిక అధినేత రవికుమార్ ప్రచురించిన ప్రత్యేక సంచిక ను వత్సవాయి గ్రామంలో ఆవిష్కరించిన ఎన్టీఆర్ జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు బొగ్గవరపు వెంకటరాజారావు , వత్సవాయి మండల అధ్యక్షులు పోలా పూర్ణచంద్రరావు, ప్రధాన కార్యదర్శి యర్రా శ్రీనివాసరావు, కోశాధికారి తొండపు బద్రి నారాయణ, జిల్లా ఆర్యవైశ్య సంఘం ప్రాంతీయ కార్యదర్శి చిరునవ్వుల రమేష్ లకు అందజేస్తున్న దృశ్యం

- 4లో

























# మైనారిటీ శాఖ ఆస్తుల జాబితా సిద్ధం కోసం కార్యాచరణ

● ఆస్తుల రక్షణ, అభివృద్ధికి చర్యలు ● మైనారిటీ శాఖాధికారులకు మంత్రి ఎన్ఎండి ఫరూక్ ఆదేశం



**అమరావతి,కలంకౌంటర్ :** రాష్ట్రంలో మైనారిటీ సంక్షేమ శాఖ కు అనుబంధంగా ఉన్న వివిధ ఆస్తుల జాబితాను సిద్ధం చేసేందుకు కార్యాచరణ ప్రారంభించాలని ఆ శాఖాధికారులకు రాష్ట్ర న్యాయ,మైనారిటీ సంక్షేమ శాఖా మంత్రి ఎన్ఎండి ఫరూక్ ఆదేశించారు. మంగళవారం వెలగపూడి సచివాలయం 3వ బ్లాక్ లోని మైనారిటీ సంక్షేమ శాఖ పేషి లో మంత్రి ఫరూక్ వివిధ అంశాలపై సమీక్ష చేశారు. మైనారిటీ సంక్షేమ శాఖ కార్యదర్శి సిహెచ్ శ్రీధర్, వక్ఫ్ సర్వే కమిషనర్ శిరీన్ బేగం, మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ ఎండి యాకుబ్ బాషా, వక్ఫ్ బోర్డు సీఈఓ మొహమ్మద్ అలీ, ఉర్దూ అకాడమీ డైరెక్టర్ గౌస్ పీర్, క్రిస్టియన్ ఫైనాన్స్ కార్పొరేషన్ ఎండి ఏ.శేఖర్ తదితరులతో శాఖపరమైన వివిధ అంశాలపై మంత్రి సుదీర్ఘంగా చర్చించారు. మైనారిటీ శాఖలోని అన్ని ఆస్తుల జాబితాను సిద్ధం చేయాలని,ఆస్తుల రక్షణ, అభివృద్ధికి అవసరమైన చర్యలు తీసుకోవాలని మంత్రి ఫరూక్ అధికారులను ఆదేశించారు. హజ్ -2026 కోసం యాత్రికుల నుండి దరఖాస్తు గడువు చివరి తేదీ 7 నాటికీ రాష్ట్రానికి కేటాయించిన కోటా 2556 కంటే తక్కువ కాకుండా దరఖాస్తులు అందేలా చూడాలని హజ్ కమిటీ ఈవో ను ఆదేశించారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుండి హజ్ యాత్రకు సంబంధించి ఇప్పటివరకు 2222 దరఖాస్తులు వచ్చాయని మంత్రి పేర్కొన్నారు. వక్ఫ్ ఆస్తులను రక్షించడానికి, అభివృద్ధి చేయడానికి అవసరమైన చర్యలను సకాలంలో తీసుకోవాలని వక్ఫ్ బోర్డు సీఈవో కు మంత్రి ఫరూక్ సూచించారు. రాష్ట్రంలోని మైనారిటీ వర్గాల సంక్షేమానికి సీఎం చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యతను దృష్టిలో పెట్టుకొని మైనారిటీ అనుబంధ శాఖలన్నీ సమన్వయంతో ముందుకు సాగాలని మంత్రి ఎన్ఎండి ఫరూక్ ఆయా శాఖల ఉన్నతాధికారులకు దిశా నిర్దేశం చేశారు.

# పనికి ఆహార పథకం ప్రతి ఒక్కరికి జీవనాధారం అవుతుంది: టీడీపీ యువ నాయకులు నిజామ్




**పిట్టలవాని పాలెం (బాపట్ల జిల్లా),కలంకౌంటర్ :** పనికి ఆహార పథకం ప్రతి ఒక్కరికి జీవన ప్రమాణాల కోసం ఏర్పాటు చేయటం జరిగింది అని టీడీపీ యువనాయకులు నిజామ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు , ఉప ముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ గారి ఆదేశాల మేరకు ఎస్ ఎస్ ఏ ఏ టి డైరెక్టర్ జి.శ్రీకాంత్ పర్యవేక్షణలో పిట్టల వానిపాలెం మండలం చందోలు గ్రామపంచాయతీలో సామాజిక తనిఖీ బృందం తనిఖీలు నిర్వహించటం అభినందనీయం అన్నారు. ఐ ఈ సి(,ఇన్ఫర్మేషన్,ఎడ్యుకేషన్ & కమ్యూనికేషన్) బృందం ద్వారా ఉపాధి శ్రామికులకు ఉపాధి హామీ పథకం యొక్క హక్కులు,రాజీలేని అంశాలు, ఎంపిక చేయబడిన పనులు, సామాజిక తనిఖీ గురించివివరించటం జరిగింది అన్నారు. గ్రామ సభ, పి ఆర్ ఏ మ్యాప్ ద్వారా అవగాహనా ర్యాలీ నిర్వహించటమ్ జరిగింది అన్నారు. శ్రాప్ %ూ%.విజయ భాస్కర్ మాట్లాడుతూ ఉపాధి హామీ పథకాన్ని ప్రజల్లోకి మరింత లోతుగా తీసుకువెళ్లి 100 రోజులు పని కల్పించాలని,జీవనోపాధిని మెరుగుపరచుకోవాలనిఅన్నారు. కూటమి ప్రభుత్వం అందిస్తున్న మద్దతును, పెరిగిన వేతనాలను వివరించటం జరిగింది అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గౌరీదేవి విజయ కుమారి. షేక్ మీరా , మునీర్ ,ఏ పి ఓ గణపతి మరియు టి ఏ,గ్రామ పెద్దలు,ప్రజలు ఉపాధి శ్రామికులు, ఫీల్డ్ అసిస్టెంట్ మహమ్మద్ సయీద్ , డిఆర్పీలు పాల్గొన్నారు

# కానిస్టేబుల్ ఉద్యోగం సాధించిన హోంగార్డ్స్ ను అభినందించిన జిల్లా ఎస్పీ






**ఒంగోలు,కలంకౌంటర్ :** ప్రకాశం జిల్లా పోలీస్ విభాగంలో విధులు నిర్వహిస్తున్న హోంగార్డ్స్ ఇటీవల ఆంధ్రప్రదేశ్ స్టేట్ లెవెల్ పోలీస్ రిక్రూట్మెంట్ బోర్డ్ నిర్వహించిన కానిస్టేబుల్ నియామక పరీక్షల్లో విజయం సాధించిన 8 మందికి సివిల్, ఒకరికి ఏపీఎస్పీ విభాగాలలో కానిస్టేబుల్ ఉద్యోగాలను సాధించగా వారందరిని మంగళవారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో జిల్లా ఎస్పీ ఏ.ఆర్. దామోదర్ ప్రత్యేకంగా అభినందించారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ కృషి, పట్టుదల, ఆత్మవిశ్వాసం ద్వారా ఈ విజయాన్ని సాధించగలిగారని ,హోంగార్డ్స్ నుండి కానిస్టేబుల్ స్థాయి సాధించడం తమ తోటి వారికి స్ఫూర్తిదాయకమని జిల్లా ఎస్పీ తెలిపారు. హోంగార్డ్స్ గా విధులు నిర్వహిస్తూనే చదువు కొనసాగించడం, పరీక్షల కోసం సన్నద్ధం కావడం సులభమైన విషయం కాదని, అయినా కూడా వారు చూపిన ఆత్మవిశ్వాసం, పట్టుదల యువతకు మార్గదర్శకంగా నిలుస్తుంది. ఉద్యోగంలోకి వచ్చిన తర్వాత కూడా అదే ఆదర్శాన్ని కొనసాగిస్తూ, నియమ నిబద్ధతతో ప్రజలకు సేవ చేయాలన్నారు. అలాగే, ఈ నేటి పోలీస్ వ్యవస్థలో సాంకేతిక పరిజ్ఞానం కూడా చాలా కీలకం కావడంతో, అందులో నైపుణ్యం పెంచుకోవాలి.ఇతర హోంగార్డ్స్ కూడా వారి లక్ష్యాన్ని స్పష్టంగా నిర్దేశించుకొని, నిరంతరంగా శ్రమించి విజయాన్ని సాధించాలన్నారు. ఉద్యోగాలు సాధించిన 9 మంది అభ్యర్థులు, తమకు కానిస్టేబుల్ ఉద్యోగాలు రావడంలో సహాయపడిన జిల్లా ఎస్పీ కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐటి కోర్ ఇన్స్పెక్టర్ సూర్యనారాయణ, ఆర్ ఐ సీతారామి రెడ్డి

# అమరావతి నిర్మాణానికి సంబంధించి అన్ని పనులు వేగంగా జరుగుతున్నాయి

● వచ్చే మార్చి నాటికి అధికారులు,ఉద్యోగుల కోసం 4 వేల ఇళ్లు పూర్తి చేస్తాం ● కాలువలు,రిజర్వాయర్ల పనులు వచ్చే ఏడాది అక్టోబర్ నాటికి పూర్తి చేసేలా ముందుకెళ్తున్నాం ● అమరావతి రైతుల కౌలు 900 మందికి మాత్రమే వివిధ కారణాలతో పెండింగ్ లో ఉంది ● ఎవరెన్ని కుట్రలు పన్నినా మూడేళ్లలో రాజధాని నిర్మాణం పూర్తి చేస్తాం ● అమరావతి నిర్మాణ పనుల పరిశీలన తర్వాత మీడియాతో మంత్రి నారాయణ........





**అమరావతి,కలంకౌంటర్ :** ఎవరెన్ని కుట్రలు చేసినా అమరావతిని మూడేళ్లలో ఖచ్చితంగా పూర్తిచేసి తీరుతామని మంత్రి నారాయణ స్పష్టం చేసారు...అసలు అమరావతిలో పనులే జరగడం లేదని ఆరోపణలు చేస్తున్న వారు క్షేత్రస్థాయికి వచ్చి చూడాలని సూచించారు...రాజధాని నిర్మాణ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు మంత్రి నారాయణ...శాఖమూరు రిజర్వాయర్,కొండవీటి వాగు,గ్రావిటీ కెనాల్ తో పాటు అనంతవరం పార్కును మంత్రి నారాయణ పరిశీలించారు..ఆ తర్వాత మీడియాతో మాట్లాడారు మంత్రి. అమరావతిలో ప్రభుత్వ భవనాల నిర్మాణానికి 2014-19 మధ్యలోనే టెండర్లు పూర్తిచేసి పనులు కూడా ప్రారంభించాం...గత ప్రభుత్వం మూడుముక్కలాటతో మొత్తం నాశనం చేసింది...అసలు రాజధాని ఎక్కడో క్లారిటీ ఇవ్వలేదు...రైతులను అనేక రకాలుగా ఇబ్బంది పెట్టింది.అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గతంలో ఉన్న టెండర్లు క్లోజ్ చేయడంతో పాటు ఇతర ఆర్థిక అంశాలను కొలిక్కి తీసుకొచ్చి పాత నిర్మాణాలపై ఐఐటీ నిపుణులతో అధ్యయనం చేసి ముందుకెళ్తున్నామన్నారు మంత్రి...ప్రస్తుతం రాజధానిలో అన్ని పనులు ప్రారంభమయ్యాయి...వచ్చే ఏడాది మార్చి నెలాఖరుకు అధికారులు,ఉద్యోగులకు సంబంధించి 4 వేల ఇళ్ల నిర్మాణం పూర్తిచేస్తామని తెలిపారు...ఇదే సమయంలో రోడ్లు,డ్రైనేజి పనులు కూడా దాదాపు పూర్తికావచ్చినట్లు చెప్పారాయన...అయితే లేఅవుట్ రోడ్ల డిజైన్లు మాత్రం ఈనెలాఖరుకు ఐఐటీ నిపుణులు ఫైనల్ చేస్తారని అన్నారు. ఇక రాజధానిలో వరద ముంపు నివారణ కొరకు కాలువల డిజైన్లు నెదర్లాండ్స్ అధికారులతో చేయించామన్నారు మంత్రి..రాజధానిలో కొండవీటి వాగు 23.6 కిమీ,పాలవాగు 16.5 కిమీ,గ్రావిటీ కెనాల్ ను 7.843 కిమీలు మొత్తంగా 47.94 కిమీ మేర కాలువలను వెడల్పు చేసి లోతుగా తవ్వుతున్నామన్నారు...వీటితో పాటు శాఖమూరు రిజర్వాయర్ ను 0.03 టీఎంసీల కెపాసిటీతో 50 ఎకరాల్లో కృష్ణాయపాలెం రిజర్వాయర్ ను 0.1 టీఎంసీతో 190 ఎకరాల్లో అలాగే నీరుకొండ రిజర్వాయర్ ను 0.4 టీఎంసీల కెపాసిటీతో 440 ఎకరాల్లో నిర్మిస్తున్నట్లు మంత్రి చెప్పారు...వర్షాల కారణంగా కాలువల పనులు కొంచెం నెమ్మదిగా సాగుతున్నాయని అన్నారు...2027 అక్టోబర్ లోగా ఆయా పనులు పూర్తిచేయాలని టార్గెట్ పెట్టుకున్నప్పటికీ వచ్చే ఏడాది చివరకు పూర్తిచేసేలా వేగంగా పనులు జరుగుతున్నాయని మంత్రి నారాయణ చెప్పారు.

**రాజధానిపై కొనసాగుతున్న కుట్రలు..** అమరావతిలో పనులు జరగడం లేదని కొంతమంది ఆరోపణలు చేస్తున్నారని..అమరావతిపై ఎన్ని కుట్రలు పన్నినా మూడేళ్లలో ఖచ్చితంగా పూర్తిచేసి తీరుతామని అన్నారు...బ్లూ- గ్రీన్ రాజధానిగా అమరావతి ఉండేలా 30 శాతం పచ్చదనానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు..కృష్ణా రివర్ ఫ్రంట్ డెవలప్ మెంట్ కూడా త్వరలోనే ప్రారంభిస్తామని....ట్రంక్ రోడ్లు పనులు ఇప్పటికే ప్రారంభం కాగా లేఅవుట్ రోడ్లకు త్వరలో పనులు ప్రారంభిస్తామన్నారు..రైతులకు ఇచ్చిన రిటర్నబుల్ ప్లాట్లలో గతంలో పాతిన సరిహద్దు రాళ్లు తొలగిపోయాయని....తాజాగా ఆయా లేఅవుట్ లలో మౌళికవసతులు కల్పించే కాంట్రాక్ట్ ఏజెన్సీలు సరిహద్దు రాళ్లను పాతుతాయని తెలిపారు.

**900 మంది రైతులకు వివిధ కారణాలతో కౌలు నిధులు పెండింగ్ లో ఉన్నాయి..** రాజధానిలో సుమారు 25 వేల మందికి ఈ ఏడాది కౌలు నిధులు జమ చేయాల్సి ఉండగా...నిన్నటి వరకూ రకరకాల కారణాలతో 7 వేల మందికి జమ కాలేదన్నారు.తాజాగా పెండింగ్ లో ఉన్న నిధులు కూడా అకౌంట్లలో జమ అయ్యాయి...అయితే బ్యాంకు అకౌంట్ తప్పుగా ఉండటం,కొంతమంది మరణించడం,మరికొంతమంది భూమి అమ్ముకోవడం వంటి కారణాలతో 900 మందికి నిధులు జమకాలేదన్నారు..అటువంటి అకౌంట్లను మరోసారి పరిశీలిస్తున్నట్లు మంత్రి నారాయణ తెలిపారు...కౌలు నిధులు జమకాని రైతులు వెబ్ సైట్లో ఫిర్యాదు చేయవచ్చని సూచించారు.

**సీఎం చంద్రబాబుపై సింగపూర్ ప్రభుత్వానికి ఎంతో నమ్మకం ఉంది..** గత ప్రభుత్వం సింగపూర్ కు మన సీఐడీ అధికారులను పంపించి వారిపై విచారణ చేయించింది...దాంతో సింగపూర్ ప్రభుత్వం ఎంతో బాధపడింది...గత ప్రభుత్వ నిర్వాకంతో సింగపూర్ - ఏపీ మధ్య సంబంధాలు దెబ్బతిన్నాయి...తిరిగి ఆ సంబంధాలు పునరుద్దరించేందుకే సీఎం చంద్రబాబు సింగపూర్ వెళ్లారని అన్నారు. సీఎం చంద్రబాబు సింగపూర్ ప్రెసిడెంట్,సీనియర్ మంత్రులను కలిసారు...అన్ని విధాల సహకరిస్తామని వారు చెప్పారు.పరిశ్రమల పెద్దలను కలిసారు.అధికారులతో చర్చించమని సీఎం ఆదేశించారు.. సింగపూర్ నేషనల్ పార్క్స్ అథారిటీ సీఆర్డీఏకు సపోర్ట్ చేస్తామని తెలిపారు...పది రోజుల్లో అథారిటీ సభ్యులు అమరావతికి రానున్నారు..సీఎం చంద్రబాబుపై సింగపూర్ ప్రభుత్వానికి ఎంతో నమ్మకం ఉందని....ఖచ్చితంగా సింగపూర్ సపోర్ట్ ఏపీకి ఉంటుందని మంత్రి నారాయణ అన్నారు.

# మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందడమే ప్రభుత్వ లక్ష్యం - కమిషనర్ ఎన్.మౌర్య








**తిరుపతి,కలంకౌంటర్ :** మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు ప్రభుత్వం అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నదని వాటిని సద్వినియోగం చేసుకోవాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య పిలుపునిచ్చారు. నగరపాలక సంస్థ, మెప్మా ఆధ్వర్యంలో మంగళవారం కచ్చపి ఆడిటోరియం మహిళా సంఘాలలోని స్టార్ పెర్ఫార్మర్ మహిళలకు లీప్ livehood enhancement and aspiring entrepreneurs program - LEAP) ఆధ్వర్యంలో ఒక్క రోజు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఒక కుటుంబం - ఒక వ్యాపారస్తుడు అనే నినాదంతో ప్రతి మహిళా సంఘంలో ఒకరిని వ్యాపారస్థుడిని చేయాలనే లక్ష్యంతో రాష్ట్ర ముఖ్యమంత్రి పని చేస్తున్నారని అన్నారు. అందులో భాగంగానే మెప్మా ఎస్.ఎం.ఈ ఫోరంతో ఒప్పందం కుదుర్చుకున్నట్లు తెలిపారు. పట్టణాల్లో స్వయం సహాయక సంఘాలలో అత్యున్నత ప్రమాణాలతో వ్యాపారం చేస్తున్న వారిని స్టార్ పెర్ఫార్మర్స్ గా గుర్తించడం జరిగిందని అన్నారు. వీరి వ్యాపారం మరింత మెరుగ్గా చేపట్టేందుకు అవసరమైన అవకాశాలు, నైపుణ్యాలను తెలిపిందుకు ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అన్నారు. వీటిని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ముఖ్యంగా రిటైల్, టెక్స్‌టైల్స్, ఫుడ్, బ్యూటీ & వెల్‌నెస్, ఫర్నిచర్ & వుడ్ ప్రొడక్ట్స్ వంటి వాటిలో మహిళా వ్యాపారవేత్తలకు స్థానిక స్థాయి నుండి గ్లోబల్ స్థాయికి వ్యాపారాన్ని వృద్ధి చేసుకోవడానికి ఆచరణాత్మక నైపుణ్యాలు, సెక్టార్-నిర్దిష్ట చర్చలు, నిపుణుల మెంటర్‌షిప్ అందించబడుతుందని తెలిపారు. అలాగే ఉద్యమ్ రిజిస్ట్రేషన్, GeM రిజిస్ట్రేషన్, IT & కంప్లయన్సెస్, నాణ్యత & ప్యాకేజింగ్, డిజిటల్ టూల్స్, మార్కెట్ యాక్సెస్ (ఆన్‌లైన్ & ఆఫ్‌లైన్), ఐ పి ఆర్ రిజిస్ట్రేషన్, బ్యాంకింగ్ సపోర్ట్ &ప్రభుత్వ పథకాలకు సంబంధించిన హెల్ప్ డెస్కులు అందుబాటులో ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్.యు.ఎల్.ఎం. డైరెక్టర్ సునీల్ కుమార్ యాదవ్ మహిళలతో ముఖాముఖి చర్చించి వారి సందేహాలను నివృత్తి చేశారు. లీప్ ప్రాజెక్ట్ డైరెక్టర్ భవ్య శర్మ, ప్రాజెక్ట్ హెడ్ శీలా శ్రీనివాస్ లు ప్రాజెక్టులు, దరఖాస్తు చేసుకునే విధానం తదితర వాటిపై శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ అమరయ్య, పథక సంచాలకులు రాఘవ రెడ్డి, సి.ఎం.ఎం.లు కృష్ణవేణి, సోమ కుమార్, లతో పాటు మహిళలు పాల్గొన్నారు. స్టార్ పెర్ఫార్మర్లకు సర్టిఫికెట్స్ అందజేశారు.

# మామునూరు ఎయిర్పోర్ట్ డెవలప్మెంట్ కు ఆమోదం

● కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడుని కలిసి కృతజ్ఞతలు తెలిపిన వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ ● వరంగల్ మామునూరు ఎయిర్ పోర్టు అభివృద్ధి పనులు, ఎయిర్ క్రాఫ్ట్ కార్యకలాపాలను వేగవంతం చేయాలంటూ కేంద్ర మంత్రిని కలిసి వినతి పత్రం అందజేసిన ఎంపీ ఎమ్మెల్యేలు





**న్యూ ఢిల్లీ,కలంకౌంటర్ :** న్యూఢిల్లీలో కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడుని మంగళవారం శాసనసభ్యులు కడియం శ్రీహరి, నాయిని రాజేందర్ రెడ్డి, కె ఆర్ నాగరాజు, గండ్ర సత్యనారాయణ, ఎమ్మెల్సీ బసవరాజ్ సారయ్య తో కలిసి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య మర్యాదపూర్వకంగా కలిశారు. ఇటీవల వరంగల్ మామునూరు ఎయిర్పోర్ట్ డెవలప్మెంట్ కు ఆమోదం తెలిపినందుకు వారు కేంద్ర మంత్రికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా మామునూరు ఎయిర్పోర్ట్ అభివృద్ధిని వేగవంతం చేయాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. అలాగే, పెద్ద విమానాల రాకపోకలకు వీలు కల్పించేలా అవసరమైన మౌలిక సదుపాయాలను త్వరగా పూర్తి చేయాలని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య కేంద్ర మంత్రిని కోరారు. ఎయిర్ పోర్టు భూసేకరణ కోసం ఇప్పటికే తెలంగాణ ప్రభుత్వం రూ.205 కోట్ల నిధులు మంజూరు చేసిందని స్పష్టం చేశారు. ఆ భూమిని విమానాశ్రయ విస్తరణ కోసం ఉచితంగా అందజేస్తుందని ఎంపీ గారు తెలియజేశారు. మామునూరు ఎయిర్పోర్ట్ అభివృద్ధితో వరంగల్ ప్రజలకు మెరుగైన విమాన సదుపాయాలు అందుబాటులోకి వస్తాయని, పర్యాటకం, వ్యాపారంతో పాటు ఉద్యోగ అవకాశాలు పెరుగుతాయని వివరించారు. వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య విజ్ఞప్తి పట్ల సానుకూలంగా స్పందించిన కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు వరంగల్ లో విమానాశ్రయ ఏర్పాటుకు సానుకూలంగా ఉన్నట్లు తెలిపారు. రోడ్డు కనెక్టివిటీ, మౌలిక వసతుల కల్పన భూసేకరణ అనంతరం విమాన రాకపోకలు ప్రారంభించేందుకు కేంద్ర ప్రభుత్వం సిద్ధంగా ఉన్నట్లు వెల్లడించారు.

# సబ్ కలెక్టర్ శ్రీ పూజ చేతుల మీదుగా బ్యాటరీ ట్రై సైకిల్ పంపిణీ

● సక్షమ్ దివ్యాంగ సేవాకేంద్రం ద్వారా దివ్యాంగుడికి బ్యాటరీ ట్రై సైకిల్ అందజేత.



**కందుకూరు, కలంకౌంటర్ :** కందుకూరు సబ్ కలెక్టర్ తిరుమాణి శ్రీ పూజ చేతులు మీదుగా దివ్యాంగునికి బ్యాటరీ ట్రై సైకిల్ మంగళవారం పంపిణీ చేశారు.సమ దృష్టి క్షమతా వికాసం, అనుసంధాన మండలి (సక్షమ్) కందుకూరు దివ్యాంగ సేవా కేంద్రం ద్వారా జిల్లెళ్ళమూడి గ్రామమునకు చెందిన దివ్యాంగుడు మణిభూషణాచారికి కందుకూరు సబ్ కలెక్టర్ తిరుమణి శ్రీ పూజ చేతుల మీదుగా అందజేశారు.ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మాట్లాడుతూ కందుకూరులో సక్షం ద్వారా ఎన్నో సేవా కార్యక్రమాలు చేశారని, ఇలాంటి మంచి కార్యక్రమాల్లో పాల్గొనడం తనకెంతో సంతోషంగా ఉందని భవిష్యత్తులో ఇలాంటి సేవా కార్యక్రమాలు మరిన్ని చేయాలని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో సక్షమ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చన్నా వెంకట రామాంజనేయులు, ముప్వల సతీష్, డాక్టర్ చక్కా వెంకట కేశవరావు,గుర్రం అల్లూరయ్య, కోట నరసింహ, బొగ్గవరపు ప్రసాద్, ఇస్కాల సురేంద్ర, రంగనాయకులు గుప్తా తదితరులు పాల్గొన్నారు.

# మంత్రాలయం శ్రీ రాఘవేంద్రస్వామి 354 వ ఆరాధన మహోత్సవాలకు వైయస్ జగన్‌కు ఆహ్వానం



**తాడేపల్లి,కలంకౌంటర్ :** వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్‌సీపీ అధినేత శ్రీ వైయస్ జగన్‌ను కలిసి మంత్రాలయం శ్రీ రాఘవేంద్రస్వామి 354 వ ఆరాధన మహోత్సవాలకు ఆహ్వానించిన రాఘవేంద్రస్వామి మఠం ప్రతినిధులు ఆగష్టు 8 నుంచి 14 వరకు మంత్రాలయంలో శ్రీ రాఘవేంద్రస్వామి ఆరాధన మహోత్సవాలు వైయస్ జగన్‌కు ఆహ్వాన పత్రిక, స్వామివారి జ్ఞాపిక అందజేసిన రాఘవేంద్రస్వామి మఠం అసిస్టెంట్ మేనేజర్ నరసింహ స్వామి, ఆలయ సూపరింటెండెంట్ అనంత పురాణిక్.

# ఇంద్రకీలాద్రి అమ్మవారిని దర్శించుకున్న మంత్రి అచ్చెన్నాయుడు దంపతులు

**విజయవాడ, కలంకౌంటర్ :** ఇంద్రకీలాద్రి కనకదుర్గమ్మ అమ్మవారిని దర్శించుకోవడం చాలా అదృష్టంగా భావిస్తున్నానని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. మంగళవారం ఉదయం మంత్రి అచ్చెన్న దంపతులు ఇంద్రకీలాద్రి అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ పండితులు వేదమంత్రోచ్ఛారణలతో ఆశీర్వదించి తీర్థప్రసాదాలు అందజేశారు. అచ్చెన్న దంపతులకు ఆలయ ఈవో సీనా నాయక్ అమ్మవారి చిత్రపటాన్ని అందచేశారు. అమ్మవారి ఆశీస్సులతో రాష్ట్ర ప్రజలు ఆయురారోగ్యాలతో, సిరిసంపదలు, సుఖసంతోషాలతో ఉండాలని, సీఎం చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రాభివృద్ధికి మరిన్ని పెట్టుబడులు రావాలని, పంటలు బాగా పండి, రైతులు సుభిక్షంగా ఉండాలని అమ్మవారిని కోరుకున్నట్లు మంత్రి అచ్చెన్న తెలిపారు.

# మహాసభ కార్యదర్శిగా ఎం.వి.ఆర్







**తూర్పు గోదావరి జిల్లా,కలంకౌంటర్ :** ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య మహాసభ కార్యదర్శిగా మండవెల్లి వెంకటేశ్వరరావు నేను ఏమిస్తూ రాష్ట్ర అధ్యక్షులు చిన్ని రామ సత్యనారాయణ నియమించగా నియామక పత్రం టీజీ వెంకటేష్ చేతుల మీదుగా అందుకన్నారు. మండవల్లి వెంకటేశ్వరరావు రాజానగరం గండేపల్లి మండలం లో ఎం వి ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో జోనల్ చైర్మన్గా రాజానగరం మండలం అధ్యక్షుడిగా రోటరీ క్లబ్ ఐకాన్స్ రాజమండ్రి వైస్ ప్రెసిడెంట్ గా ప్రస్తుతం అధ్యక్షుడిగా సేవలందిస్తున్నారు. కుల మతాలకు అతీతంగా గర్భిణీ స్త్రీలకు సామూహిక సీమంతాలు, సామూహిక షష్టిపూర్తులు ఇలా ఎన్నో ఆధ్యాత్మిక కార్యక్రమాలు ఎంవిఆర్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా చేసారు. ఈయనకు రాష్ట్ర కార్యదర్శిగా నియమించడం పట్ల జిల్లా అధ్యక్షులు బత్తుల సత్యనారాయణ బృందం శుభాకాంక్షలు తెలిపారు. పదవికి వన్నె తెచ్చే నాయకుడిగా ఎం.వి.ఆర్ ఉంటాడని పలువురు ఆర్యవైశ్య నాయకులు శుభాకాంక్షలు తెలిపారు.

# టీజీ భరత్ జన్మదిన వేడుకలు లో పాల్గొన్న తట వర్తి,పాదర్తి, బ్రహ్మం గుప్తా











**కర్నూలు,కలంకౌంటర్ :** రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రిటి జి భరత్ ని శాలువలు తో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ కార్యదర్శి, కావలి మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు తటవర్తి రమేష్, డా.పాదర్తి నాగరాజు, రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ ఉపాధ్యక్షులు మెంటా బ్రహ్మం గుప్తా, డా.పాదర్తి నాగరాజు, ఫార్మా సురేష్, తదనంతరం కర్నూలు లో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసిన మంత్రి వర్యులు టి జి భరత్ ....ఆయన వెంట కుడా చైర్మన్ సోమిశెట్టి వెంలటేశ్వర్లు, ఇల్లూరు లక్ష్మయ్య, దేవకి వెంకటేశ్వర్లు, టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సోమిశెట్టి నవీన్,రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరక్టర్ నాగేంద్ర, తటవర్తి రమేష్, మెంటా వీర బ్రహ్మం గుప్తాలిడా.పాదర్తి నాగరాజు,ఫార్మా సురేష్.

# మంత్రి టీజీ భరత్ ను ఘనంగా సన్మానించిన దేవకి





**కర్నూలు,కలంకౌంటర్ :** రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి వాసవి సత్ర సముదాయాల గౌరవాధ్యక్షులు టీజీ వెంకటేష్ కుమారుడు టీజీ భరత్ పుట్టినరోజు సందర్భంగా కర్నూలు పట్టణంలోని వారి నివాసమందు వాసవి సత్ర సముదాయాల ఆధ్వర్యంలో వాసవి సత్ర సముదాయాల అధ్యక్షులు దేవకి వెంకటేశ్వర్లు కేకు కోసి, భారీ గజమాలతో ఘనంగా సన్మానించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా దేవకి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మంత్రి టీజీ భరత్ అహర్నిశలు రాష్ట్ర అభివృద్ధి కోసం కష్టపడి పని చేస్తున్నారని, శ్రీ వాసవి మాత ఆశీస్సులతో తండ్రిని మించిన తనయుడిగా ఎదిగి భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించి ఆర్యవైశ్యులకి సమాజానికి మరిన్ని సేవలు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వాసవి సత్ర సముదాయాల ప్రధాన కార్యదర్శి ఇల్లూరి లక్ష్మయ్య, ఆర్యవైశ్య నాయకులు పోతుల సురేష్, ఎం వెంకటేశ్వర్లు, తటవర్తి రమేష్, బ్రహ్మం గుప్తా, కలంకౌంటర్ దినపత్రిక అధినేత రవికుమార్ గుప్తా, శ్రీకాకుళం శ్రీనివాస్, భవనాశి శ్రీనివాస్, నాగాల మల్లికార్జున, కోటా హనుమంతరావు, సుబ్బరామయ్య తదితరులు పాల్గొన్నారు.

# పందిటి హరీష్ ఆధ్వర్యంలో ఘనంగా మంత్రి టీజీ భరత్ జన్మదిన వేడుకలు




**పామూరు, కలంకౌంటర్ :** ఆంధ్రప్రదేశ్ పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ పుట్టినరోజు సందర్భంగా పామూరు పట్టణ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో, కనిగిరి నియోజకవర్గ టీడీపీ వాణిజ్య విభాగ అధ్యక్షులు పందిటి హరీష్ ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా పందిటి హరీష్ ఆధ్వర్యంలో పామూరు పట్టణ టీడీపీ నాయకులు భరత్ కోసం ప్రత్యేకంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పందిటి హరీష్ మాట్లాడుతూ మన రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో "టీజీ భరత్ తన స్పష్టమైన దృష్టితో, ప్రజల పట్ల ఉన్న నిబద్ధతతో పరిశ్రమల రంగంలో ఆంధ్రప్రదేశ్‌ను ముందుకు తీసుకెళ్తున్నారు. యువతకు ప్రేరణగా నిలుస్తూ, ప్రభుత్వంలో కీలక పాత్ర పోషిస్తున్నారు." "టీజీ భరత్ కి ఆయురారోగ్యంతో కూడిన దీర్ఘాయుష్షు కలగాలని, ఆయన ఆశయాలు నెరవేరాలని, రాష్ట్ర ప్రజల కోసం మరిన్ని సేవలు అందించాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నాను. ఈ కార్యక్రమంలో పామూరు మండల పార్టీ అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు, పట్టణ టిడిపి అధ్యక్షులు సయ్యద్ అమీర్ బాబు, టిడిపి నాయకులు యువ కార్యకర్తలు పాల్గొన్నారు.

# చేనేతకు చేయూత...

- హ్యాండ్లూమ్ వస్త్రాలపై జీఎస్టీని భరించాలని నిర్ణయం
- చేనేత శాఖ సమీక్షలో సీఎం చంద్రబాబు
- జాతీయ చేనేత దినోత్సవం నుంచి నిర్ణయాల అమలు

**అమరావతి, కలంకౌంటర్ :** చేనేత రంగానికి ఊతమిచ్చేలా... నేతన్నలను ఆదుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం కొన్ని కీలక నిర్ణయాలు తీసుకుంది. మంగళవారం చేనేత శాఖపై రాష్ట్ర సచివాలయంలో సీఎం సమీక్షించారు. చేనేత కార్మికులను ఏ విధంగా ఆదుకోవాలనే అంశంపై చర్చించారు. వ్యవసాయం తర్వాత చేనేతే అత్యంత కీలకమైన రంగంగా ఉందని.. దీని మీద ఆధారపడిన వారికి అండగా నిలవాల్సిన అవసరం ఉందని సీఎం అన్నారు. ఈ మేరకు ఇటీవల జమ్మలమడుగు పర్యటనలో ఓ చేనేత కుటుంబ సభ్యులతో మాట్లాడిన సమయంలో తన దృష్టికి వచ్చిన అంశాలను సమీక్షలో చంద్రబాబు ప్రస్తావించారు. మగ్గాలకు 200 యూనిట్లు.. అలాగే పవర్ లూమ్స్ కు 500 యూనిట్ల వరకు ఉచితంగా విద్యుత్ అందివ్వాలని నిర్ణయించారు. ఈ మేరకు చేపట్టాల్సిన ప్రక్రియను వెంటనే ప్రారంభించాలని సీఎం అధికారులను ఆదేశించారు. చేనేత వస్త్రాలపై జీఎస్టీ విషయంలో ఈ సమీక్షలో మరో కీలక నిర్ణయం తీసుకున్నారు. హ్యాండ్లూమ్ వస్త్రాలపై జీఎస్టీని రాష్ట్ర ప్రభుత్వమే పూర్తిగా భరించేందుకు సిద్ధమైంది. చేనేత వస్త్రాలపై విధిస్తున్న జీఎస్టీని రాష్ట్ర ప్రభుత్వమే కేంద్రానికి చెల్లించనుంది. చేనేత వస్త్రాలపై జీఎస్టీ విషయంలో ఎన్నికల్లో ఇచ్చిన హామీని నెరవేర్చేలా ఈ సమీక్షలో సీఎం నిర్ణయం తీసుకున్నారు. దీని వల్ల చేనేత రంగం పుంజుకుంటుందని... తక్కువ ధరల్లో చేనేత వస్త్రాలు అందుబాటులోకి వస్తాయని అధికారులు వివరించారు.

# పీవీఎం మాధవ్ ను మర్యాదపూర్వకంగా కలిసిన వాణివెంకట్



**గుంటూరు, కలంకౌంటర్ :** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర రథసారథి పి.వి.ఎన్ మాధవ్ సారధ్యం రాష్ట్ర పర్యటనలో భాగంగా మొట్టమొదటిసారిగా గుంటూరుకు విచ్చేసిన సందర్భంగా గుంటూరు జిల్లా అధ్యక్షులు చెరుకూరి తిరుపతి రావు ఆధ్వర్యంలో గుంటూరు శ్రీ కన్వెన్షన్ లో జరిగిన విస్తృత కార్యకర్తల సమావేశం లో గుంటూరు జిల్లా మహిళా మోర్చా మహిళ లు అభినందించడం జరిగింది. జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు నాగమల్లేశ్వరి, ఉపాధ్యక్షులు వాణి వెంకట్ మాధవ్ ను మర్యాదపూర్వకంగా కలసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వాణి వెంకట మాట్లాడుతూ రాష్ట్ర అధ్యక్షులు మాధవ సారధ్యంలో ఆంధ్రప్రదేశ్లో భారతీయ జనతా పార్టీ ఇంకా బలోపేతం కావాలని వాణి వెంకట్ ఆకాంక్షించారు.



మంత్రి భరత్ పుట్టినరోజు సందర్భంగా కలర్ కౌంటర్ దినపత్రిక ప్రచురించిన ప్రత్యేక సంచిక ను కందుకూరు నగర ఆర్యవైశ్యులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కలంకౌంటర్ దినపత్రిక స్టేట్ కోఆర్డినేటర్ డాక్టర్ చక్కా వెంకట కేశవరావు, ఆర్యవైశ్య నాయకులు కోటా కిషోర్ బాబు, కాకుమాని ప్రవీణ్ కుమార్, పబ్బిశెట్టి వరదరాజ, కంకణాల వెంకటేశ్వర్లు,ఇస్కాల సురేంద్ర, మురారిశెట్టి రమేష్, దేశ శ్రీను, చేగు నాగేంద్ర కుమార్ తదితరులు పాల్గొన్నారు.

–కందుకూరు,కలంకౌంటర్ :


VAARAHI
— SILKS —
Threads of Luxury, Woven with love...



Patola Banaras | Kanjeevaram | Paithani | Organza | Chikankari | Soft Pattu | Muslin
Bandhini | Kanchi Tissue | Crush Tissue | Designer Tussar | Georgette | Fancy | Ikkat

VAARAHI SILKS Ph. 91000 03343 | www.vaarahisilks.com
Road No. 36, Jubilee Hills | Road No.1, Kukatpally.
SCAN TO FOLLOW US ON
INSTAGRAM FACEBOOK

# జన్మదినోత్సవ ప్రత్యేక సంచిక ఆవిష్కరించిన మంత్రి టీజీ భరత్






(మొదటిపేజీ తరువాయి)

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీ జీ భరత్ పుట్టినరోజు సందర్భంగా మచిలీ పట్నం కలంకౌంటర్ దినపత్రిక అధినేత రవికుమార్ ముద్రించిన కర్నూలు ప్రజల దళపతి అను స్పెషల్ ఎడిషన్ ను స్థానిక శ్రీ వాసవి క్షేత్రమునందు పెడన పట్టణ ఆర్యవైశ్య స్వచ్ఛంద సేవా సంస్థల ప్రతినిధులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత ఆర్యవైశ్యుల పరిరక్షణ సమితి (ఆప్స్) వ్యవస్థాపకులు డా.కొల్లూరి చిన్నా ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య మహాసభ సేవా కార్యక్రమాల కమిటీ చైర్మన్ మామిడి వెంకట వరప్రసాదరావు కృష్ణాజిల్లా ఆర్యవైశ్య సంఘం అధికార ప్రతినిధి చిట్టూరి పశుపతినాథ్ బాబు వైద్య శిబిరముల కమిటీ చైర్మన్ ఆత్మకూరి సురేష్ కుమార్ 11 సూత్రాల అభివృద్ధి కమిటీ వైస్ చైర్మన్ జల్లూరి రమేష్ పెడన మండల ఆర్యవైశ్య సంఘం కార్యనిర్వాహక అధ్యక్షులు జల్లూరి చిట్టి కోటయ్య పెడన పట్టణ ఆర్యవైశ్య సంఘం ప్రధాన కార్యదర్శి కే టీ మురళీకృష్ణ వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ అనుబంధ సంస్థ కెసిజిఎఫ్ వాసవి క్లబ్ పొట్టి శ్రీరాములు పెడన అధ్యక్షురాలు కొమ్మూరు విజయ దుర్గ కోశాధికారి తమ్మన అన్నపూర్ణ పెడన పట్టణ శ్రీ వాసవి మహిళా మండలి అధ్యక్షురాలు తమ్మన లక్ష్మీ తాయారు ప్రధాన కార్యదర్శి మామిడి సావిత్రి ఆర్యవైశ్య పెద్దలు జల్లూరి రంగారావు తదితరులు పాల్గొన్నారు.

**మచిలీపట్నం లో....** వాసవి అమ్మ వారి ఆశీస్సులు రాష్ట్ర మంత్రి. టీజీ భరత్ జన్మదినోత్సవం సందర్భంగా కలం కౌంటర్ దినపత్రిక ప్రత్యేక సంచికను మచిలీపట్నం లో వాసవి అమ్మవారి పాదాల చెంత ఉంచి మరియు వెంకటేశ్వరస్వామి వారి పాదాల చెంత ఉంచి ఆశీస్సులు తీసుకున్న దృశ్యం.

**మచిలీపట్నం అవోపా ఆధ్వర్యంలో.....** రాష్ట్ర మంత్రి. టీజీ భరత్ జన్మదినోత్సవం సందర్భంగా కలం కౌంటర్ దినపత్రిక అధినేత రవికుమార్ నేతృత్వంలో ప్రత్యేక సంచికను మచిలీపట్నం లో అవోపా ఆధ్వర్యంలో మాజీ మున్సిపల్ చైర్మన్ మోట మర్రి బాబా ప్రసాద్ ముఖ్యఅతిథిగా ఆవిష్కరించారు.

**రేపల్లె లో....** రాష్ట్ర మంత్రి టీజీ భరత్ జన్మదినోత్సవ ప్రత్యేక సంచిక ను ఆర్యవైశ్య ప్రముఖులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రత్యేక సంచిక ను అద్భుతంగా రూపొందించిన పత్రిక అధినేత రవికుమార్ ను అభినందించారు.
















## కర్నూలు కలెక్టర్ కు ప్రత్యేక సంచిక అందజేసిన రవికుమార్

**కర్నూలు,కలంకౌంటర్ :** కర్నూలు జిల్లా కలెక్టర్ రంజిత్ బాషా కు రాష్ట్ర మంత్రి టీజీ భరత్ జన్మదినోత్సవం సందర్భంగా ముద్రించిన ప్రత్యేక సంచిక ను అందజేసిన కలం కౌంటర్ దినపత్రిక అధినేత రవికుమార్. ప్రత్యేక సంచిక చూసి అభినందించిన జిల్లా కలెక్టర్.



Printed,Published and owned by Chitta Vasavidevi Printed at Rama Offset Printers, 7th ward, Ponnuru, Guntur District-522 124 Andhra Pradesh and Published at 7th ward, Ayyappa Nagar, Ponnuru-522 124, Guntur District. Andhra Pradesh. Editor : Chitta Vasavidevi. RNI No.APTEL/2016/69464, Phone No.9346935672, kalamcounter@gmail.com